క్లుప్తంగా

బీసీబంధు లబ్ధిదారుల ఎంపికలో అన్యాయం



మాట్లాడుతున్న ఎంపీటీసీ సుజాత

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో బీసీబంధు, గృహలక్ష్మి పథకంలో అసలైన అర్హులకు అన్యాయం జరిగిందని నార్సింగి ఎంపీటీసీ ఆకుల సుజాత మల్లేశంగౌడ్ ఆరోపించారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపికలో అర్హులను ఎంపిక చేయలేదని ఆరోపించారు. ఈ రెండు పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ న్యాయం జరిగేవరకు తాము విశ్రమించమని స్పష్టం చేశారు. ఈ విషయమై మెదక్ ఎంపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగకపోతే ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలో సీడీపీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. దీంతో పాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మురళి, ఎంపీటీసీ వీణ, ఈఓ వెంకట రాములు, పున్నయ్య, నారాయణ, ప్రవీణ్, ఖాదర్ తదితరులున్నారు.

క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం



క్రీడాసామగ్రి అందిస్తున్న కార్యదర్శి జితేందర్

చిలప్‌చెడ్(నర్సాపూర్): యువకులు క్రీడలు ఆడడంతోనే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని ఉప సర్పంచ్ రాజ్ కుమార్, కార్యదర్శి జితేందర్ అన్నారు. సోమవారం వారు మండలంలోని చండూర్ గ్రామ యువకులకు తెలంగాణ ప్రభుత్వం అందజేసిన క్రీడల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకులు మొబైల్ ఫోన్లతో కాకుండా మైదానంలో క్రీడలు ఆడేందుకు శ్రద్ధ చూపాలన్నారు. చదువుతో పాటు, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరను సర్పంచ్ గోదావరి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, రేషన్ డీలర్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

పందుల పెంపకానికి భూమి కేటాయించండి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రభుత్వం పందుల పెంపకానికి భూమి ఇచ్చి, ఎరుకల కులస్తుల ఆర్థికాభివృద్ధికి పాటు పడాలని చిలప్‌చెడ్ మండల ఎరుకల సంఘం సభ్యులు అన్నారు. సోమవారం వారు తమకు ప్రభుత్వ భూమి ఇప్పించాలని చిలప్‌చెడ్ తహసీల్దార్ ముస్తాక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎరుకల కులస్తులు శాస్త్రీయ పద్ధతిలో పందులు పెంచుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, మండల పరిధిలో పందుల పెంపకానికి 3 నుంచి 5 ఎకరాల భూమి ఇవ్వాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు తమకు భూమి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైశయ్య, యెల్లదాసు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, నర్సింలు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మెదక్ కలెక్టరేట్: పట్టణానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. శివ, మహిళా మోర్చా జిల్లా సెక్రెటరీ నిర్మలతో పాటు పలువురు మైనంపల్లి రోహిత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు.

నేడు మీలాద్ ఉన్ నబీ జల్సా

టేక్మాల్(మెదక్): మండలంలో సాలోజిపల్లి గ్రామంలో మంగళవారం మిలాద్ ఉన్ నబీ జల్సా ఉత్సవాలు నిర్వహిస్తారని మండల కోఆప్షన్ సభ్యులు మజహర్ సోమవారం తెలిపారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత



పట్టించుకోని అధికారులు

శివ్వంపేట(నర్సాపూర్): నిబద్ధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా చెట్లు నరికివేస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మండల పరిధిలోని ఉసిరికపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పచ్చని చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా కోత యంత్రాలతో తొలగిస్తు రవాణా చేస్తున్నారు. వాల్టా చట్టానికి వ్యతిరేకంగా చెట్లను నరికివేస్తున్న వారిపై సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కలపను ఒక పరిశ్రమకు తలిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఓ పైపు చెట్లను పెంచాలని ప్రభుత్వం హరితహారం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ వ్యాపారులు అవేమీ పట్టించుకోకుండా భారీ వృక్షాల కూల్చివేతకు పూనుకుంటున్నారు. సంబంధిత అధికారులు చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

హడావుడిగా శంకుస్థాపనలు



మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్

నర్సాపూర్: ఎన్నికల కోడ్ వస్తుందని హడావుడిగా సోమవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నర్సాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న పలు భవనాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అసంపూర్తిగా ఉన్న వాటిని ప్రారంభించడం, భవన నిర్మాణ పనులు సగం పూర్తయిన వాటికి శంకుస్థాపన చేయడం గమనార్హం. నర్సాపూర్‌లో ఐదు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులు సగం వరకు పూర్తవగా సోమవారం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌తో పాలు పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే అసంపూర్తిగా ఉన్న లైబ్రరీ భవనాన్ని పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. కాగా రూ.రెండు కోట్లతో నిర్మించ తలపెట్టిన దోబిఘాట్‌కు, ఆర్యవైశ్య భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాగా బస్టాండ్, తూప్రాన్ చౌరస్తా సమీపంలో నిర్మాణాలు చేపట్టగా చాలా ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న రెండు పబ్లిక్ టాయిలెట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబరు మన్సూర్, కమిషనర్ వెంకట్‌గోపాల్, ఇతర నాయకులు రాజుయాదవ్, భిక్షపతి, ఆంజనేయులుగౌడ్, రాజేందర్, రాంచందర్, నగేశ్, దావూద్, రమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వండి



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

చిన్నశంకరంపేట(మెదక్): పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మిర్జాపల్లి రహదారిపై రాస్తారోకో చేశారు. సోమవారం మండల కేంద్రంలో యువకులతో పాటు బీజేపీ నాయకులు ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ ఆధ్వర్యంలో పోలీస్‌లు అక్కడికి చేరుకొని బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పటికీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన లెబర్‌ను తీసుకొచ్చి ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. పరిశ్రమల యజమాన్యాలు వెంటనే యువకులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేందర్‌రెడ్డి, గణేశ్, శంకర్, మధు, మంజుల, శివలక్ష్మి పాల్గొన్నారు.

బొడ్డెమ్మ పండగ సందడి



శివ్వంపేటలో బొడ్డెమ్మ ఉత్సవాలు



చేగుంటలో ఆడుతున్న మహిళలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో సోమవారం బొడ్డెమ్మ ఉత్సవాలు నిర్వహించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం బొడ్డెమ్మల పండగ సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు పూలతో బొడ్డెమ్మను ఏర్పాటు చేసి పండగను ప్రారంభించారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటతో పాటు పలు గ్రామాల్లో బొడ్డెమ్మ ఉత్సవాలను సోమవారం ప్రారంభించారు.

ఫ్లెక్సీలు, బ్యానర్‌ల తొలగింపు



వెల్దుర్తిలో ఫ్లెక్సీలు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

వెల్దుర్తి(తూప్రాన్): కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో సర్వత్రా ఎన్నికల కోలాహలం నెలకొంది. ఎక్కడ చూసినా, ఏ ఇద్దరు నేతలు కలిసినా ఎన్నికలకు సంబంధించిన చర్చనే నడుస్తోంది. అయితే నోటిఫికేషన్ వెలువడిన వెంటనే అధికారులు తమ పని ప్రారంభించారు. ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఆయా పార్టీ నాయకులు వేసిన పోస్టర్‌లు, ఫ్లెక్సీలు, వాల్‌రైట్స్‌ను రెవెన్యూ అధికారులు పంచాయతీ సిబ్బందితో తొలగించారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పంచాయతీ ఆపరేటర్లు

మెదక్ కలెక్టరేట్: గ్రామ పంచాయతీ ఈ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సుముఖత ప్రకటించడంతో సోమవారం మెదక్‌లో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రశేఖర్‌గౌడ్, సాయికుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, రామస్వామి, రవీందర్, పూట్ల రమేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

మెదక్: టీపీసీసీ సభ్యుడు మామిళ్ల ఆంజనేయులు సోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిహేనేళ్లుగా ఎన్నో కష్టాలకు ఓర్చి పార్టీని కాపాడుకుంటే ఎన్నికల సమయానికి డబ్బు సంచులతో వచ్చిన వారికి టికెట్ ఇవ్వటాన్ని ఆయన తప్పుబట్టారు.

నిధులు మంజూరు

చిన్నశంకరంపేట(మెదక్): ఉమ్మడి మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల నిర్వహణకు 7 కోట్ల 90 లక్షల నిధులను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారంతో మంజూరైనట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన నిధుల ప్రొసీడింగ్ కాపీలను సర్పంచ్‌లకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోచయ్య, గోపాల్నాయక్, సత్యనారాయణగౌడ్, శేఖర్, సిద్ధిరాములు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న 104 ఉద్యోగుల సమ్మె

మెదక్ కలెక్టరేట్: వైద్య ఆరోగ్య శాఖలో 15 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని 104 ఉద్యోగులు అన్నారు. డిమాండ్ల సాధనలో భాగంగా సోమవారం 7వ రోజు కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో నిరవధిక సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, ఉద్యోగులు పోలయ్య, భూపతి, అవినాష్ గౌడ్, రాజు, ఇక్బాల్, నూరొద్దీన్, సంజయ్, రవిందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించండి’

నర్సాపూర్: నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించాలని మండలంలోని చిప్పల్‌తుర్తి ఎంపీటీసీ సభ్యురాలు సంధ్యారాణి పార్టీ అధిష్టానాన్ని సోమవారం కోరారు. అభ్యర్థి ప్రకటించే విషయంలో వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి

చిన్నశంకరంపేట(మెదక్): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని సూరారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. పేదల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే నేరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, మాజీ సర్పంచ్ మైనంపల్లి రంగారావు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మెదక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి జహీర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలతో ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్ గెలుపునకు ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలే దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



సీసీరోడ్లను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్

వెల్దుర్తి(తూప్రాన్): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ అన్నారు. మాసాయిపేట మండలంలోని హకీంపేటలో రూ.2.10 కోట్లతో బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, రామంతాపూర్‌లో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.13లక్షలతో డ్రైనేజీ స్లాబ్ నిర్మాణాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు విఠల్, మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు స్టేషన్ శ్రీను, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నర్సాపూర్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్న డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం పట్టణంలో ఆర్డీఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ చార్జీలు విడుదల చేయాలన్నారు. పెంచిన మెస్ చార్జీలు తక్షణమే అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం డీఏఓ సహదేవ్‌కు అందజేశారు. ధర్నాలో రాహుల్, రాజేశ్, విఘ్నేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన గిరిజన యువకులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని పెద్దశివునూర్ తండాకు చెందిన గిరిజనులు వార్డు మెంబర్ మాలోత్ మోహన్‌తో పాటు 30 మంది యువకులకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీలోకి చేరిన గిరిజన యువకులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాంచంద్రంతో పాటు తండా నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించండి



పథకాలను వివరిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న మురళీధర్ యాదవ్

శివ్వంపేట(నర్సాపూర్): ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని రాష్ట్ర నాయకుడు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని శివ్వంపేటలో సోమవారం శక్తి కేంద్రాల్లో బూత్ కమిటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్ల నుంచి అమలు చేసిన పథకాల గురించి వివరించారు. బీజేపీతో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవిగౌడ్, అశోక్, వినోద్ తదితరులు ఉన్నారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయండి

కౌడిపల్లి(నర్సాపూర్): బీజేపీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ తెలిపారు. సోమవారం మండలంలోని భుజిరంపేటలో మనంతయపల్లి తండా, పీర్య తండా పంచాయతీ శక్తి కేంద్రం ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు తండాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. పీఎం నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం బీజేపీ అధ్యక్షుడు రాకేశ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి మధు, బూత్ అధ్యక్షుడు ప్రభు, బాలశెట్టి, సంధ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వర్గల్(గజ్వేల్): ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్గల్ తహసీల్దార్ హరికిరణ్‌కుమార్ హెచ్చరించారు. వర్గల్‌లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలంటూ సోమ వారం రెడ్డి సంఘం ప్రతినిధులు, స్థానికులతో కలిసి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ స్పందించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ శివ్వంపేటలో విద్యుత్ వెలుగులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో విద్యుత్ వెలుగులు వెలగనున్నట్లు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. 20 లక్షల నిధులతో తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన హైవేపై శివ్వంపేటలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు పోచగౌడ్, కొండల్, నాయకులు లక్ష్మీనర్సయ్య, అశోక్, దావుద్ ఉన్నారు.

◆ పరామర్శ

రామాయంపేట(మెదక్): మండలంలోని ఆర్.వెంకటాపూర్ గ్రామంలో నీటిగుంతలో పడి మృతిచెందిన ఆరేళ్ల బాలుడు దీక్షిత్ కుటుంబాన్ని సోమవారం మైనంపల్లి సోషల్ సర్వీసెస్ చైర్మన్ రోహిత్ పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారున. పీసీసీ సభ్యుడు సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌సాగర్, అల్లాడి వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

◆ బీటీరోడ్డు పనులు ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని దేవులపల్లిలో బీటీరోడ్డు పనులను సర్పంచ్ ప్రమీల, ఎంపీటీసీ జ్యోతి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్ డిప్యూటీ ఈఈ అమరేశ్వర్, ఏఈ ప్రభాకర్ పరిశీలించారు. రోడ్డు పనులు పూర్తయితే సమస్య తీరుతుందని గ్రామస్తులు తెలిపారు.

◆ మట్టి సేకరణ

మనోహరాబాద్(తూప్రాన్): ప్రధాని పిలుపు మేరకు గ్రామాల్లో మేరా దేశ్, మేరా మిట్టి అనే కార్యక్రమాన్ని మండలంలో చేపట్టినట్లు మండల బీజేపీ అధ్యక్షుడు నరేందర్‌చారి అన్నారు. సోమవారం మండలంలోని లింగారెడ్డిపేట్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్‌గౌడ్, గ్రామ బూత్ అధ్యక్షుడు వెంకటచారితో కలిసి మట్టి సేకరించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా దళితమూర్తి అధ్యక్షుడు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్ తదితరులున్నారు.

◆ రోడ్డు పనులకు భూమిపూజ

టేక్మాల్(మెదక్): టేక్మాల్ - ఎల్లుపేట తారురోడ్డుకు సోమవారం ఎంపీపీ చింతస్వప్న భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎల్లుపేట సర్పంచ్ సాయిలు, వెల్పుగొండ సర్పంచ్ నారాయణ, కమ్మరికత్త సర్పంచ్ రాంచందర్, నాయకులు మల్లేశం, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్, నారాయణరెడ్డి, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ పాఠశాల అదనపు భవన నిర్మాణ పనులు ప్రారంభం

చేగుంట(తూప్రాన్): మండలంలోని పొలంపల్లి గ్రామంలో సోమవారం పాఠశాల అదనపు భవన నిర్మాణ పనులను ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణంతో పాటు పాఠశాల అదనపు గది నిర్మాణం పూర్తి కాగా సోమవారం రెండు భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మలసత్యం, హెచ్ఎం సిద్దిరాములు, సహకార సంఘం చైర్మన్ పరమేశ్, విద్యాకమిటీ చైర్మన్ సురేశ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

◆ పల్లె దవాఖానాలు ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి, మహమ్మద్ నగర్, కౌడిపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్వహించిన పల్లె దవాఖానాలను ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సాయిలు, దివ్య మహిపాల్‌రెడ్డి, శివాంజనేయులు, సీహెచ్ఓ సూపరింటెండెంట్ మురళి, మండల వైద్యాధికారి శ్రీకాంత్, నాయకులు మధుసూదన్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణ నాయక్, యాదుల్ వైద్య సిబ్బంది మల్లికార్జున్, మజీద బేగం, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రగతి బాటలో పల్లెలు

గజ్వేల్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దిలాల్‌పూర్‌లో సర్పంచ్‌తో కలిసి సోమవారం హైమాస్ట్ లైట్లు, పౌర సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను చేపట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేశం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, నాయకులు కరుణాకర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, లచ్చిరెడ్డి, శివకుమార్, అమృతరెడ్డి, కొమురయ్య, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.